TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 122 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.26.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




"శ్రీ కృష్ణ, కార్తికేయ,దత్తాత్రేయ,హనుమాన్ విగ్రహా ప్రతిష్టాపన మహొత్సవం

" తేదీ నవంబర్ 24,25,26, శ్రీ కిషన్ మహారాజ్ శ్రీ నవశక్తి దుర్గామాత మందిరం ఆదిలాబాద్

# మోగిన పంచాయతీ ఎన్నికల నగారా

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను ఆమె వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు చెప్పారు. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నామని వివరించారు. ఉప సర్పంచ్ ఎన్నికను కూడా అదే రోజు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) మంగళవారం నుంచే అమల్లోకి వచ్చిందని రాణి కుముదిని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు మొదటి సారి సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటికీ అక్టోబర్ 9న షెడ్యూల్‌పై హైకోర్టు స్టే విధించినట్టు తెలిపారు. ప్రస్తుతం రెండవ సారీ విడుదల చేస్తున్న నోటిఫికేషన్ ప్రక్రియ అమల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నోటా అమల్లో ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. బందోబస్తు, రవాణా తదితర కారణాల వల్ల మూడు దశల్లో ఎన్నికలను నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ప్రతి దశకు రెండు రోజుల వ్యవధి ఇచ్చామని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహిస్తున్నందున వ్యవధి వల్ల మొదటి దశ ఎన్నికల ఫలితాలు తర్వాతి ఎన్నికల పై ఉండవని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలి పారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్ని కలకు డిసెంబర్ 3 నుంచి నామినేష న్లు స్వీకరించనున్నట్టు వివరించారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు,38,350 వార్డులకు,మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వ హించనున్నట్టు వెల్లడించారు.రాష్ట్రం లోని 299వార్డులు, 32 గ్రామ పంచాయతీల్లో కోర్టు కేసులు, ఇతర వివాదాల వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయని తెలిపారు. అందులో ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25 గ్రామాలు,



కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని 2 గ్రామాలు, ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలో 4 గ్రామాలు, పెనుబల్లి మండలంలో ఒక గ్రామం ఉన్నాయని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆగిన పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల జీపీ మహేశ్‌భగవత్,, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తగ్గిన బీసీల సీట్లు

బీసీ సర్పంచ్ స్థానాలు ఈ సారి తగ్గినట్టు తెలుస్తోంది. జిల్లాల వారీగా ఎన్నికల అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించి ప్రభుత్వానికి సమర్పించినా,పంచాయతీరాజ్ శాఖ గాని ఎన్నికల సంఘం గాని రాష్ట్ర వ్యాపిత రిజర్వేషన్ల తుది జాబితాను ప్రకటించలేదు. బీసీ సంఘాలు, ఇతర వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం రోటేషన్ పేరుతో రిజర్వేషన్ల ఖరారుతో బీసీలకు అన్యాయం జరిగిందని సమాచారం. 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల కంటే ప్రస్తుతం 2025లో జరిగే ఎన్నికల్లో 600 సీట్లు తగ్గినట్టు తెలు స్తోంది. గతంలో 23శాతం బీసీలకు దక్కగా ఈసారి 18 శాతానికి పడి పోయినట్టు గణాంకాలు చెబుతున్నా యి. 30 మండలాల్లో ఒక్క గ్రామం కూడా బీసీలకు దక్క లేదనీ, 80 మండలాల్లో ఒకటి నుంచి రెండు గ్రామాలు మాత్రమే బీసీలకు దక్కా యని తెలుస్తోంది. రెండు రోజుల్లో రిజర్వేషన్ల పూర్తి వివరాలు తెలుస్తా యని భావిస్తున్నారు.

# భవిష్యత్‌పై విశ్వాసం కల్పించేలా బ్రాండింగ్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ నిలిచేలా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిలవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. డిసెంబరు 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న సమ్మిట్‌కు సంబంధించి బ్రాండింగ్‌పై హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం రాత్రి సీఎం సమీక్ష నిర్వహించారు. గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి వివిధ సంస్థలు రూపొందించిన ప్రచార చిత్రాలు, వీడియోలను ముఖ్యమంత్రి వీక్షించి పలు మార్పులు చేర్పులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ ఫ్యూచర్ సిటీలో విభాగాల వారీగా మనం చేపట్టే పనులకు సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రచారంలో ప్రముఖంగా ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సమగ్రంగా వివరించాలన్నారు. హైదరాబాద్‌కు అనుకూలాంశాలైన ఇన్నర్ రింగు రోడ్డు, అవుటర్ రింగు రోడ్డు, రానున్న రీజినల్ రింగు రోడ్డు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే, రైలు మార్గం, డ్రై పోర్ట్‌తోపాటు తెలంగాణలోని కళా, సాంస్కృతిక, భాష, వాతావరణ అనుకూలతను వివరించాలని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1999 నుంచి ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా విధానపరమైన నిర్ణయాల్లో ఎలాంటి మార్పులేని అంశాన్ని, పెట్టుబడుల విషయంలో మద్దతుగా నిలుస్తున్న విషయాన్ని బలంగా నొక్కి చెప్పాలని సీఎం సూచించారు. తెలంగాణ బ్రాండింగ్‌కు సంబంధించి మన రాష్ట్రానికే పరిమితమైన, వైవిధ్యమైన రామప్ప ఆలయంలోని నంది, సమ్మక్క సారక్క జాతర, నల్లమల్ల పులులు, మహబూబ్‌నగర్ జిల్లాకే ప్రత్యేకమైన ఎద్దులు, తెలంగాణ నుంచి జాతీయ రాజకీయాలను శాసించిన పి.వి.నరసింహారావు వంటి ప్రముఖులు, కళాకారులు, క్రీడాకారులు, అంతర్జాతీయ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్న ప్రముఖులు ఇలా ప్రతి ఒక్క దానికి బ్రాండింగ్‌లో చోటు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ వేదికలను బ్రాండింగ్‌కు సమర్థంగా వినియోగించాలని సీఎం ఆదేశించారు.

సమీక్షలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, సంజరు కుమార్, సందీప్ కుమార్ సుల్తానియా, శశాంక, ఇ.వి.నరసింహారెడ్డి, ముష్రాఫ్ అలీ, సర్ఫరాజ్ అహ్మద్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల విలీనం..తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జీహెచ్‌ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు



తెలిపారు. అంతేకాకుండా మరో డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు.

# తొలి మానవ సహిత ప్రయోగం విజయవంతం




బీజింగ్ :అమృత్ తెలంగాణ: చైనా షెన్‌జౌ–22 అంతరిక్ష నౌక ప్రయోగం విజయవంతమైంది. దేశ మానవ సహిత అంతరిక్ష కార్యక్రమ చరిత్రలో ఇది మొదటి అత్యవసర ప్రయోగంగా గుర్తింపు పొందింది. వాయువ్య చైనాలోని జియుక్వాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుంచి మంగళవారం షెన్‌జౌ–22 అంతరిక్షంలోకి దూసుకెళ్లిందని చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ(సీఎంఎస్‌ఏ) తెలిపింది. లిఫ్ట్ ఆఫ్ అయిన కొన్ని నిమిషాల తర్వాత, షెన్‌జౌ–22 అంతరిక్ష నౌక లాంగ్ మార్చ్ రాకెట్ నుంచి విజయవంతంగా విడిపోయి దాని ప్రణాళికాబద్ధమైన కక్ష్యలోకి ప్రవేశించిందని సీఎంఎస్‌ఏ ప్రకటించింది. షెన్‌జౌ–22 అంతరిక్ష నౌక పూర్తిగా సరుకుతో నిండి ఉంటుంది. వీటిలో కక్ష్యలో ఉన్న టైకోనాట్‌లకు ఆహారం , అంతరిక్ష కేంద్రం కోసం పరికరాలు ఉన్నాయి.

# కాంగ్రెస్ అరాచకాలపై 'విద్యార్థి రణభేరి'

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై 'విద్యార్థి రణభేరి' మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, గురుకులాల సమస్యలపై త్వరలో పోరుబాట చేపట్టనున్నట్టు ప్రకటిం చారు. వచ్చేనెల నుంచి నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ఆందోళనలు నిర్వహించాలని ఆయన చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలో విద్యా రంగానికి స్వర్ణయుగం తెచ్చారనీ, గురుకుల విద్యా సంస్థలు, కాలేజీల ఏర్పాటుతో లక్షల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని, వైఫల్యాలను విద్యార్థులు సోషల్ మీడియా వేదికగా ఎండ గట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అరాచకాలపై పోరాడి, ప్రతి విద్యార్థి ఒక యోధుడిగా ఎదగాలని కోరారు. తెలంగాణ చరిత్రలో నవంబర్ 29న దీక్ష దివాస్ ఒక గొప్ప మహా ఘట్టంగా నిలిచిపోతుందని వివరించారు. ఈనెల 29న దీక్ష దివాస్ అన్ని విశ్వ విద్యాల యాలూ, కాలేజీల్లో ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యమాల నుంచే నాయకులు పడతారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేవలం స్థానిక సంస్థలకే కాదనీ, విద్యా, ఉద్యోగ అవకాశాల్లోనూ రిజర్వేషన్లు పెంచుతామంటూ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ అంశంపై విద్యార్థులు, యువతను జాగృతం చేయాలన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలయ్యేదాకా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

అంబానీ సరసన నిలవాలనుకుంటున్న రేవంత్‌రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవినీతి కోసమే హెచ్ఐఎల్‌టీపీ విధానాన్ని తెచ్చారని



కేటీఆర్ విమర్శించారు. రూ.ఐదు లక్షల కోట్ల కుంభ కోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని ఆరోపించారు. ఈ విధానం ద్వారా ఆయన అంబానీ సరసన నిలవాలని ప్రయత్నం చేస్తు న్నట్టు కనిపిస్తోందనీ, అందుకే అంత భారీ దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలి పారు. 20పారిశ్రామిక వాడల్లోని 9,292 ఎకరాల భూమిని ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు ఈ విధానాన్ని తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డితోపాటు ఆయన మనవడు, ముని మనవడు వరకు కావాల్సినన్ని డబ్బులు సంపాదించుకునే ప్రయ త్నంలో భాగంగానే ఈ విధానాన్ని తెచ్చారని తెలిపారు. ఇలా లక్షలాది కోట్ల రూపాయల భూములను అప్పనంగా చేస్తున్న ఈ భూముల దందా పైన వెంటనే ప్రజలను జాగ్రత్త పరుస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని విద్యార్థి నాయకులకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఇదే అంశాన్ని జీహెచ్‌ఎంసీలో బీఆర్ఎస్ కార్పొ రేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జనరల్ బాడీ కౌన్సిల్ సమావేశంలో నిలదీశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే జి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపునిచ్చారు.




సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



సమావేశంకు హాజరైన మహిళలు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి మంగళవారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల (SHG) మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను వ్యాపారాల వైపు దారితీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 3.03 కోట్లు విలువైన రుణాలకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రుణాలను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలకు సూచించారు. SHGలను దత్తత తీసుకుని వ్యాపారాభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, కుటుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. SHG మహిళలు బస్సులు, పెట్రోల్ పంపులు వంటి రంగాల్లో కూడా యజమానులు అయ్యే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు కలిసి 3.03 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మైన సంఘాలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

# జీసీసీ సొసైటీ ల సర్వసభ్య సమావేశాలు




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మంగళవారం నాడు ఆదిలాబాద్ మరియు ఇచ్చోడా జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ) సర్వ సభ్య సమావేశాలను గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ చైర్మన్ సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను సంబంధిత మేనేజర్లు చదివి వినిపించారు. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరుపున మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్ డిపో లను బలోపేతం చేసి, బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించేలా చేయాలనీ, అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని, ధాన్యం, కందులు, మొక్క జొన్న, సొయా వంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు. అవసరమైన చోట గోడౌన్ లు రేపైర్స్ చేయాలనీ, వాటికీ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీస్కొని, పనులు ప్రారంభించాలని తీర్మానించారు. జీసీసీ కి సంబంధించిన ఆస్తులని, భూములను కాపాడటానికి రక్షణ చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. జీసీసీ సంస్థ అభివృద్ధి పథం లో పయనించాలని, సిబ్బంది అందరు కలిసి కృషి చేయాలనీ ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్లు ఇస్తారి, గులాబ్ సింగ్, ఆదిలాబాద్, ఇచ్చోడా సొసైటీ ల సిబ్బంది, డివిజనల్ సిబ్బంది, అధికార, అనధికార సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# నేటి నుంచే అమల్లోకి ఎన్నికల కోడ్..

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో నేటి(మంగళవారం) నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని SEC వెల్లడించింది. 3 విడతల్లో(డిసెంబర్ 11, 14, 17) ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతకు నవంబర్ 27 నుండి నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. రెండవ విడతకు నవంబర్ 30 నుండి, మూడో విడతకు డిసెంబరు 3 నుండి నామినేషన్లను స్వీకరిస్తారని SEC తెలిపింది.

# సమాజ భద్రతలో నేర నియంత్రణ ముఖ్యమైనది.

విధులలో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి.
పోలీస్ యూనిఫామ్ సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెంచుతుంది.
ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
దొంగతనాలు, ఆర్థిక నేరాలు జరగకుండా, రాయితీ బియ్యం తరలకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
ప్రజలలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలి.
పట్టణంలో నమోదైన ప్రతి ఒక్క కేసు వివరాలను క్షుణ్ణంగా పరిశీలన
ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ప్రజలలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విధులు నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ తనిఖీ నిర్వహించడం జరిగింది. మొదటగా పూల మొక్కతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి మరియు వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ జిల్లా ఎస్పీ ని సాదరంగా ఆహ్వానించారు. పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై విచారించారు. రిసెప్షన్ సెంటర్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వార్డు పోలీస్ ఆఫీసర్ కు కేటాయించి విచారణ చేపట్టాలన్నారు. పట్టణంలో వార్డు పోలీస్ ఆఫీసర్ ప్రతిరోజు సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని రాబట్టాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధ్యతల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, బాధితులకు తగ్గ న్యాయం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బందిచే పరేడ్ నిర్వర్తించి పరేడ్ ద్వారా శారీరక మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. పోలీస్ స్టేషన్లో లో ఉన్న శివాలయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సిబ్బందితో మాట్లాడుతూ విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ప్రజలతో నీతి నిజాయితీతో నడుచుకోవాలని, విధులలో సమయపాలన, క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని, పై అధికారి ఆదేశించిన ఆదేశాలను తుచా – తప్పకుండా పాటించాలని తెలిపారు. పట్టణంలో రాత్రి సమయాలలో ఓపెన్ డ్రింకింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ జరగకుండా పటిష్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. గంజాయి లభ్యం కాకుండా, గంజాయి రహిత జిల్లా ను సృష్టించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గంజాయి పండించిన సేవించిన రవాణా చేసిన వ్యాపారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూనే ఉండాలన్నారు. వర్టికల్ విధానం ద్వారా ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పోలీసు పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా వీధుల నిర్వర్తన ఉండాలని, పోలీసు ను కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రౌడీలను సస్పెక్ట్ లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వారి కదలికలను కట్టడి చేస్తూ ఉండాలన్నారు.

న్యాయస్థానం నందు నేరస్తులకు శిక్షలు పడినప్పుడు, సమాజం మంచి ప్రవర్తన కై అడుగులు పడతాయన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి కేసు పూర్వపరాలు దర్యాప్తు పరిశోధన పై వివరాలను సమీక్షించారు. ఎలాంటి పెండెన్సీ లేకుండా దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్షలు పడే విధంగా విచారణ చేపట్టాలన్నారు. విధులను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులను ప్రశంస పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గస్తీ నిర్వహిస్తున్న సమయంలో దొంగలను పట్టుకుంటూ, ఆర్థిక నేరాల అరికట్టడంలో డైల్ హండ్రెడ్ మరియు పెట్రో కార్ సిబ్బంది చురుకుగా విధులను నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐ బి సునీల్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, రమ్య, ఇసాక్ అలీ, హరుణ్ అలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జలసంచాయ్ – జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా, గురువారం సాయంత్రం కలెక్టరేట్ చాంబర్‌లో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్‌ను కూడా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు. జిల్లాకు ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డు లభించడం పట్ల ఎస్పీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "జిల్లా అభివృద్ధి దిశగా ఇటువంటి విజయాలు మరింత వేగం తీసుకొస్తాయి. ముమ్ముందు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ, జిల్లా ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తాం" అని తెలిపారు.

# ఘనంగా లక్ష్మీనరసహింహ్స్వామి కళ్యాణం.






మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 25: మెట్ పల్లి పర్రె వంశం వారి లక్ష్మీనరసింహస్వామి బోయవాడ ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు ఎదురుకోలు హోమము అనంతరం కళ్యాణం మహోత్సవం కార్యక్రమాంతరం తీర్థ ప్రసాద అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పర్రె చిన్నయ్య, ముఖ్య సలహాదారులు పర్మి నరసయ్య, మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రె శంకర్, పర్రె మిలటరీ శంకర్, లింగయ్య, జైన్బార్, శంకర్, దీపక్, సంతోష్, కిరణ్, లక్ష్మణ్, పింజర్ల రాజు, కట్ట పోష, శంకర్, రమేష్, రవికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధిగాంచిన దేవాలయాలను సందర్శించిన కుటుంబ సభ్యులతో బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రసిద్ధ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని, గుడెంగుట్ట శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారిని, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వార్లను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . ఈ సందర్భంగా వేములవాడ లో కోడె మొక్కును తీర్చుకోవడంతో పాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశిర్వచనాలను అందజేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని దేవదేవుళ్ళను ప్రార్థించినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీలో గందరగోళం

## ప్రభుత్వ పథకాలు మీ ఇంటి నుండి ఇవ్వడం లేదు .
## ఎవరిని రావద్దనే హక్కు మీకు లేదు ..మహిళలు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 25 మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవమైన బతుకమ్మ పేరు మీద 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడ పడుచుకి బతుకమ్మ చీరలు అందించింది . కానీ దాదాపు 1800 వందలు మహిళలు ఉన్న మొగిలిపేట లో కనీసం 1000 చీరలు కూడా రాలేవని చీరలు అందని మహిళలు చెప్పుకుంటున్నారు . ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాలు మారతాయి వారి వారి ప్రాధాన్యత అంశాలు మారుతుంటాయి. కానీ ప్రజాపభుత్వం పేరుతో ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ,ఎలక్షన్లు వస్తున్నాయంటే పథకాలు ముందుకొస్తున్న విషయం ఏ సగటు మనిషిని అడిగినా చెప్తాడు. రైతులకు రైతు బంధు ఇవ్వడంలో కోత, యూరియా ఇవ్వడంలో కోత, ఊరూరికి మార్కెట్ లు ఏర్పాటు చేయడంలో కోత,ధాన్యం కొనే సమయ పాలనలో కోత , రైతులందరికీ రుణమాఫీ చేయడంలో కోత, పంటలకు నష్టపరిహారం కల్పించడంలో కోత ,ఆఖరికి తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ పేరు రూపుమాపి ఇందిరమ్మ పేరు మీద ఇస్తున్న చీరల్లో కూడా కోత విదిస్తున్నారని మహిళలు వాపోతున్నారు. సగం మందికి కూడా రాలేవు అని బాధపడడం కంటే ,సగం మందికైన వచ్చాయని సరిపెట్టుకుంటున్నారు ఒక ప్రక్క అందరినీ కలుపుకుపోవాలని ప్రభుత్వం చెబుతున్న కానీ గ్రామాల్లో ఆ యొక్క వాతావరణం కనిపించడం లేదు . 5 సంవత్సరాలు సర్పంచ్ గా చేసిన వ్యక్తికి ప్రజల్లో ఎంతో కొంత అభిమానం ఉంటుంది ,సహజంగా పిలుస్తారు దానిని తప్పు అనడం, తప్పని మహిళలు భావిస్తున్నారు. చీరల పంపిణీ కార్యక్రమంలో మహిళలు కోరిన నేపథ్యంలో ఫోటో దిగడానికి వచ్చిన మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజును , కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డకున్నారు.(అందరినీ కలుపుకుపోవాలని ప్రభుత్వం చెబుతున్నా కూడా) వారి మధ్య చిన్నపాటి వాగ్వివాదం జరిగింది. కార్యక్రమం సక్రమంగా జరగాలనే సదుద్దేశంతో మాజీ సర్పంచ్ నాగరాజు అక్కడి నుండి వెళ్ళిపోయారు ఇదంతా అక్కడే ఉన్న మహిళలు గమనిస్తున్నారు

ఏ పార్టీ వారైనా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన వ్యక్తులను అడ్డుకునే అధికారం ఎవరికి లేదని ప్రభుత్వ పథకాలు వారి ఇంటినుండి ఇవ్వడంలేదని ప్రజల సొమ్ముతోనే ఇస్తున్నారని స్థానిక మహిళలు మాట్లాడుకుంటున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

జన్నారం గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని సుందర మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీలో సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం శాఖ సమావేశం మగ్గిడి జయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శాఖ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి కొండగోర్ల లింగన్న, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే అబ్దుల్లా హాజరై స్థానిక సమస్యలపై చర్చించారు. కాలనీలో ముఖ్యంగా మురికి కాలువలు లేక వార్డులన్నీ కంపు కొడుతున్నాయి అన్నారు. రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## పేదవారి సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

## ... మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి గారు





ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన లబ్ధిదారులతో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బైంసా నవంబర్ 25 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ను పరిశీలించడం జరిగింది స్లాప్ లెవెల్ వరకు కొన్ని ఇండ్లు ఇక్కడ పూర్తయినవని, మొత్తం గ్రామంలో 12 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నదని ఇండ్ల నిర్మాణం పూర్తయినాకొద్దీ దశల వారీగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమవుతున్నావని అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సుమారు 5 నుంచి 40 ఇందిరమ్మ ఇండ్ల వరకు శాంక్షన్ అయినవని పనులు కూడా జరిగి లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమవుతున్నాయని అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎవరి ప్రమేయం లేకుండా డైరెక్ట్ గా మా ఖాతాలోకి డబ్బులు వస్తున్నావని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకు రుణపడి ఉంటామని అన్నారు. రెండో విడతలో కూడా మన నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,కి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కు ముధోల్ నియోజక వర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి ఉత్తంభాలే రావు,ఏఎంసీ డైరెక్టర్ అరుణ్, దిగంబార్,గోపి, అవినాష్, మరియు గ్రామస్తులు ఉన్నారు.

# దాబాడీ గ్రామంలో పర్యటించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభివృద్ధి నా బాధ్యత

## గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్ల 50 లక్షలు మంజూరు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని మారుమూల గ్రామమైన దాబాడీ గ్రామాన్ని ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు సందర్శించారు. గ్రామంలో గలా హనుమాన్ ఆలయాన్ని దర్శించుకొని గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారిని గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ఇండ్ల సమస్య, డ్రైనేజి సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాద మాట్లాడుతూ.. గ్రామానికి అతిపెద్ద సమస్య రోడ్డు అని తనను సంప్రదించినప్పుడు గ్రామానికి తాత్కాలిక రోడ్డు కొరకు రూ. 10 లక్షలు మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తానని హామీ. గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. వీరితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అతి త్వరలోనే రైతులకు ఇవ్వాల్సిన పేమెంట్లు చేస్తామని వాగ్దానం



యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: అతి త్వరలోనే రైతులకు ఇవ్వాల్సిన పేమెంట్లు పేమెంట్ చేస్తామని వాగ్దానం చేసామని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం, యాదగిరిగుట్ట, ఆయన మాట్లాడుతూ డైరెక్టర్లు అందరం కలిసి ఎన్ డి డి బి ని అందరి సమక్షంలో పిలిచి, ఎన్ డి డి బి అయితేనే మదర్ డైరీ కి పూర్వవైభవం వస్తుందని, రైతులకు ఇవ్వాల్సిన డబ్బు కూడా సకాలంలో చెల్లించడానికి వీలుంటుంది అని అన్నారు. కొన్ని బ్యాంకుల ఇబ్బందులు జరగడం వల్ల బిల్లులు ఇన్ని రోజులు ఆలస్యమైంది అని, బ్యాంకు వాళ్ళ క్లియరెన్స్ కూడా వాళ్లే తీసుకొని అతి త్వరలోనే రైతులకు చేయాల్సిన పేమెంట్లు చేస్తామని అన్నారు. ఆలేరు శాసనసభ్యులు ముందు కూడా ఎన్ డి డి బి వాళ్లు అతి త్వరలో రైతులకు పేమెంట్ క్లియర్ చేస్తామని అన్నారు అని తెలిపారు. డైరెక్టర్ లము అంతా సమిష్టి నిర్ణయం తోటి ఎన్ డి డి బి వాళ్ల కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే రైతులకు డబ్బులు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. మళ్లీ ఎటువంటి ఇబ్బంది ముందు ముందు రాకుండా మదర్ డైరీని కాపాడడానికి మా వంతు కృషి మేము చేస్తామన్నారు. జరిగిన ఆలస్యానికి రైతులందరికీ కూడా చేతులెత్తి నమస్కరిస్తున్నామన్నారు. బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకుండా ప్రొక్యూర్మెంట్ ను యధావిధిగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 15 రోజులకు ఒకసారి పేమెంట్లు వస్తాయని అన్నారు. జరిగిన జాప్యానికి క్షమించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నరసింహ, కందాల రంగారెడ్డి, సందిల భాస్కర్ గౌడ్, గొల్లపల్లి రాం రెడ్డి, నరేందర్ రెడ్డి, కస్తూరి పాండు, మండలి జంగయ్య, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యునతికి ప్రభుత్వం కృషి..



కుభీర్ : అమృత్ తెలంగాణ: మహిళల అభ్యునతి కి ప్రభుత్వం కృషి చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కుభీర్ రైతు వేదికలో చీరాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతితి గా హాజరై డ్వాక్రా మహిళలకు చీరాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నియోజక వర్గంలో ఉన్న ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేయడం జరుగుతుంది. అక్కడి నుంచి ప్రభుత్వ ఉన్నాత పాఠశాలలో నూతనంగా నిర్మించే భవిత కేంద్రనికి 10లక్షల నిధులు, జూనియర్ కళాశాల నిర్మాణానికి 56లక్షలతో నిర్మించే ముడు గదుల కు భూమి పూజ చేశారు. పనులను నాణ్యత తో చేపట్టి విద్యార్థులకు త్వరగా అందించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మన్ కళ్యాణ, ఆత్మ కమిటీ చెర్మన్ సిద్ధం వేవేకానంద్ మాజీ ఎంపీపీ విఠల్, నగేష్ బీజేపీ మండల అధ్యక్షులు ఏశాల దత్తత్రి ఎంపీడీఓ సాగర్ రెడ్డి తహసీల్దార్ శివరాజ్ ఎస్ ఓ వాణి శ్రీ ఐకేపీ సీసీ లు మహిళలు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సుస్వాగతం బోర్డు పునర్నిర్మాణం



సుస్వాగతం బోర్డ్ పునరుద్దీకరణ



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 25 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామ శివారులో సుస్వాగతం బోర్డును గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పునర్నిర్మానం చేశారు గతంలో గ్రామానికి దగ్గరగా ఉండేది ప్రస్తుతము గ్రామ బార్డర్ గొదూరు శివారు ప్రారంభంలో దీనిని పునర్నిర్మాణం చేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఏడిపెల్లి వెంకటస్వామి కమిటీ సభ్యులుపాల్గొన్నారు

# పురుగుల మందు తాగి మృతి..

## కుమారుడు బడికి వెళ్లకపోవడంతో మనస్థాపం చెంది తండ్రి మృతి.....

## భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు.....



పురుగుల మందు తాగి మృతి చెందిన గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్, జి నవంబర్ 25 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని అంజని తాండ గ్రామానికి చెందిన చవాన్ గణేష్, 50 పురుగుల మందు తాగి మృతి.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత రెండు సంవత్సరాల నుండి కుస్లీ, గ్రామానికి బతుకుతెరువు కోసం తన కుటుంబంతో వెళ్లి అక్కడే నివాసం ఉంటున్నాడు. సూర భోజన్న, వద్ద గొర్ల, కాపరిగా పని చేస్తున్నాడు మృతుడికి ఒక కూతురు ఒక కుమారుడు కూతురు బైంసా ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటుండగా కుమారుడు నర్సాపూర్ జి ప్రైవేటు పాఠశాలకు వెళ్లేవాడు కానీ గత కొన్ని రోజుల నుండి పాఠశాలకు పోకపోవడంతో భార్యను మందలించడం జరిగింది కుమారుడు పాఠశాలకు పోకపోవడానికి తల్లి కారణమని నీ వల్లే వాడు పాఠశాలకు వెళ్త లేడంటూ భార్యతో గొడవపడ్డాడు నేను జీవితాంతం పాలేరుగనే పనిచేస్తూ జీవిస్తున్నాను ఎంత కష్టమైనా పర్వాలేదు నా పిల్లలు మంచిగా చదువుకోవడానికి ఎన్ని డబ్బులు అయినా ఖర్చు పెడతాను అంటూ నా కుమారుడు నా మాదిరిగా కష్టపడద్దు అనే ఉద్దేశంతో పిల్లల కోసం అహర్నిశలు కష్టపడేవాడు కానీ కుమారుడు బడికి ఎంత చెప్పినా పోకుండా ఇంటి వద్దనే ఉంటుండడంతో మంచి గా చదివించాలన్న తండ్రి కోరిక నెరవేరే పరిస్థితి లేకపోవడంతో మనస్తపం చెంది సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్లడంతో తిరిగి రాత్రి అయిన ఇంటికి రాకపోయేసరికి భయాందోనలకు గురైన కుటుంబ సభ్యులు బంధువులకు సమాచారం అందించి సోమవారం రాత్రి నుండి ఆచూకీ గురించి వెతకగా మంగళవారం ఉదయం కుస్లీ గ్రామ శివారులో పంట చేన్లో చేవాన్ గణేష్ , పురుగుల మందు త్రాగి మృతి చెందడంతో భార్య చౌవన్ లలిత, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై గణేష్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# ఇందిరమ్మ ఇండ్లకు పట్టాలు పంపిణీ..



పెద్దవూర :అమృత్ తెలంగాణ: నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూరమండలం నాయిన వానికుంట, నాయిన వానికుంట తండాలో మంగళవారం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నెరవేరుతుందని, సన్న బియ్యం పంపిణి, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల విద్యుత్తు వంటి అభివృద్ధి పనులు చెప్పట్టిందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిందని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని అధిక మెజారిటీ స్థానాలు గెలుపొందుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుకు ప్రతి ఒక్కరికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దవూర పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి,బొల్లిగొల్ల లింగయ్య, చిమట వెంకటేశ్వర్లు, కొట్టే మల్లేష్,మేకల శివశంకర్,జనపాటి సతీష్,రాజారాం నాయక్, కొట్టే వెంకటయ్య, కొట్టే శంకరయ్య, చందు నాయక్, మేకల నాగరాజు,పులి రవి, రమేష్ నాయక్, కొట్టే సాయికుమార్,మేకల లింగయ్య, వినోద్ నాయక్,పులి రామారావు,లకుపతి, శ్రీను, ఎన్ఎస్ యూ ఐ నాయకులు తదుపరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలి



తుంగతుర్తి :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణి చేస్తున్న ఇందిరమ్మ చీరెలు,18 సంవత్సరాలు నిండి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని, బిటిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,పొదుపు సంఘాల్లో లేని మహిళలకు ఇవ్వరా.. వాళ్ళుమహిళలు కారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.గత కెసిఆర్ ప్రభుత్వంలో 18సం,రాలు నిండి తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి సోదరిమణికి బతుకమ్మ చీరెలు అందచేయడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు దండుకొని మరోసారి మహిళలను మోసం చేద్దామని చూస్తున్న కార్యక్రమంలో భాగమే ఈ చీరల పంపిణీ కార్యక్రమం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు రైతు రుణ మాఫీ,రైతుభరోసా, సబ్సిడీ గ్యాస్,ఉచిత కరెంట్, సన్న దాన్యానికి బోనస్ ఇవన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు.చీరెల పథకం కూడా అలాగే అసంపూర్తిగా ఉందని అన్నారు.అందుకే మహిళలకు విజ్ఞప్తి చేస్తున్నాం అసంపూర్తిగా మీకు చీరెలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# రూపాయి ఖర్చు లేకుండా అత్యాధునిక వైద్యం





ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరికి అత్యధిక వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రాణాలోకా అబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నంలో రూ.30 కోట్ల వ్యాయామంతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రికి మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడత రూ .30 కోట్లతో మొదటి దశ నిర్మాణం పూర్తి చేయనున్నామని తెలిపారు. పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్యాన్ని అందజేస్తామని ఆ లక్ష్యంతో ప్రభుత్వం వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో ఇప్పటికే చర్చించడం జరిగిందని, మరో రూ .50 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చి రెండో బ్లాక్ నిర్మాణానికి కూడా కృషి చేస్తామని తెలిపారు.

ఈ ఆస్పత్రి నిర్మాణంతో ఇబ్రహీంపట్నం రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. గత 40 సంవత్సరాల క్రితం పురాతన ఆసుపత్రి భవనంలో ప్రజలకు కనీస వసతులు కరువై పశువుల వైద్యశాల కంటే హీనంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్లు ఉంటే మందులు ఉండవని.. మందులు ఉంటే డాక్టర్లు ఉండే పరిస్థితి గతంలో ఉండేది లేదని ఆందోళన వెలిబుచ్చారు. గతంలో వైద్యం వికటించి అనేక మంది మహిళలు మృత్యువాత పడ్డ సందర్భంలో ప్రతిపక్షంలో ఉన్న వారిని నాణ్యమైన వైద్యం అందించేందుకు హైదరాబాదు నగరాల్లో పలు హాస్పిటల్ చేర్పించామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొదట ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు మార్చాలని నిర్ణయించుకున్నామన్నారు.

ఆ దిశగానే నేడు మొదటి అడుగు పడిందని వివరించారు. ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. వంద పడకల ఆసుపత్రిలో అత్యాధునిక వసతులు కల్పిస్తామని వివరించారు. అంతే కాకుండా ఇబ్రహీంపట్నంలో సెంట్రల్ లైటింగ్ విధానాన్ని సైతం మారుస్తామన్నారు. మెరుగుపరుస్తావని గుర్తు చేశారు. ప్రజలు ఈ ఆసుపత్రిని సద్వినియం చేసుకునే విధంగా కృషి చేస్తామని వివరించారు. చనిపోయిన శవాలకు కూడా పోస్టుమార్టం చేయించలేని దుస్థితి కనిపించని ఆందోళన వ్యక్తం చేశారు ఇలాంటి సమస్యలను తక్షణ పరిష్కరించి ప్రజలకు మెరుగైన అత్యధిక వైద్యాన్ని అందజేస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లిక, మాజీ కౌన్సిలర్ భాను బాబు, సొసైటీ చైర్మన్ పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో నవవధువు మృతి – భర్తకు తీవ్ర గాయాలు




మిరుదొడ్డి :అమృత్ తెలంగాణ: నవవధువు మృతి చెంది భర్త తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన సంఘటన సిద్దిపేట జిల్లా మీరు దొడ్డి మండలం పెద్దచెప్పల గ్రామంలో చోటుచేసుకుంది. ప్రమాదంలో ఆమె భర్త తీవ్రగాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇటీవలే వీరిద్దరికీ వివాహం జరగ్గా.. మృత్యువు వారిద్దరినీ విడదీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల శివారులో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నవవధువుప్రణతి (24), సాయికుమార్ లు ఉద్యోగం నిమిత్తం సిద్ధిపేట నుంచి టూవీలర్ పై హైదరాబాద్ కు పయనమవ్వగా.. ట్రాక్టర్ అదుపు తప్పి వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. అంబులెన్సులో గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా.. ప్రణతి దారిలోనే మృతి చెందింది. సాయికుమార్ కు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. నవదంపతుల జీవితంలో జరిగిన ఈ విషాద ఘటన.. ఇరు కుటుంబాలతో పాటు గ్రామస్తులచే కంటతడి పెట్టించింది.

# నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి..



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణ పరిధిలోని రైతు మిత్ర ఫర్టిలైజర్స్, సాయి మహేశ్వర ఫర్టిలైజర్స్, అమర్ సాయి ఫర్టిలైజర్స ఎంబి అక్కయ్య ఫర్టిలైజర్స్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే ప్రతి సారి విక్రయ రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తనాల ఎమ్మార్పీ ధరలు, నాణ్యత వివరాలు పూర్తిగా పరిశీలించి కొనుగోలు చేయాలని కోరారు. తీసుకున్న రసీదులను పంట కాలం మొత్తం భద్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. నాణ్యమైన విత్తనాలు – ఎరువులనే విక్రయించాలని డీలర్లకు సూచించారు. నాణ్యతలో లోపాలు ఉన్నట్లయితే సంబంధిత డీలర్లపై శాఖ తరఫున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం జిల్లాలో చలి తీవ్రంగా ఉన్నందున రైతులు విత్తనాలు నాటే కార్యక్రమాన్ని ఒక వారం రోజులపాటు వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏ డి ఎస్ సైదా నాయక్, డీలర్లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహిపాల్


వికారాబాద్ .అమృత్ తెలంగాణ: కొడంగల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సీపీఐ(ఎం) నేతలను ముందుస్తు అరెస్టులు చెయ్యడం సరికాదు. ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరంకుశ పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఖబర్దర్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మహిపాల్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ అందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చెయ్యాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. విద్యా, వైద్యం అందరికీ ఉచితంగా అందించాలని తెలిపారు. రోడ్లు బాగు చెయ్యాలి. అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం, ఆర్టీసీ బస్ స్టాండ్ లలో తాగునీరు అందించాలని అన్నారు. ఉద్యోగ కార్మికులకు రావలసిన పెండింగ్ పిఆర్సిపిఎఫ్ డబ్బులు వెంటనే ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. అంతే కానీ, నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజాసమస్యలను ప్రభుత్వాల దృష్టికి తెచ్చే సీపీఐ(ఎం) నేతలను అరెస్టులు చెయ్యడం సరికాదని అన్నారు.

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రధమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com